

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

మంగళవారం,11 నవంబర్ 2025

8 పేజీలు


# మరి కొన్నాళ్ళు ఇంతే!

- టీడీపీ జిల్లా అధ్యక్షుల జాబితా ఇంకా పెండింగ్
- తాజాగా ఎమ్మెల్యేల అభిప్రాయాలూ మరోసారి
- విశాఖ సదస్సు తరువాతే జాబితా విడుదల - జాప్యంపై క్యాడర్ కస్సుబుస్సు!

**ఏలూరు,సూర్యప్రతినిధి :** టీడీపీ జిల్లా అధ్యక్షుల జాబితా విడుదల మరింత జాప్యం కానుంది. ఇప్పటికే అన్ని కోణాల్లో అభిప్రాయ సేకరణ దాదాపు పూర్తి చేశారు. ఈలోపు ఎమ్మెల్యేల పనితీరు చర్చకు వచ్చింది. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలో ఎమ్మెల్యేలపై పెద్దగా వివాదాలు లేకపోయినా ఇంకా స్పీడందుకోవాలనే భావనలో పార్టీ ఉంది .అలాగే త్వరలో పార్టీక్షేత్రస్థాయి స్థానిక కమిటీలతో ప్రమాణం చేయించి కొత్తఊపు తేవాలని భావిస్తున్నారు. జిల్లా పార్టీ అధ్యక్షుల జాబితా విడుదలలో మరింత జాప్యం అనివార్యంగా కనిపిస్తుంది. తొలుత ఈజాబితా ఈనెల మొదటి వారంలో విడుదలచేస్తారని ఊహించారు. కానీఈలోపు వివిధజిల్లాలో ఎమ్మెల్యేల అభిప్రాయం మరో మారు తీసుకోవాలని భావించారు. వాస్తావానికి ఇప్పటికే మంత్రులు,ఎంపీ,ఏమ్మెల్యేలు,ఏమ్మెల్సీల అభిప్రాయం తెలుసుకున్నారు. చాలా మంది రాత పూర్వకం కూడా ఇచ్చారు. అయితే ఈ తరహాలో లేఖలు ఇచ్చిన వారంతాఈ సిఫారసులను రహస్యంగా ఉండేలా చూడాలని పరిశీలకులని కోరారు. ఏలూరు జిల్లాలో మంత్రి కొలుసు పార్ధ సారధితో సహ ఎంపీ పుట్టా మహేష్, మరో ముగ్గురు ఎమ్మెల్యేలున్నారు. వీరిలో దెందులూరు

- తరువాయి 2లో..

# నారాయణపురంలో పంట నష్టాలను పరిశీలించిన కేంద్రబృందం





**ఉంగుటూరు, మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లాలో మోంథా తుఫాన్‌నష్టాల పరిశీలనకు కేంద్ర ప్రభుత్వం నియమించిన పరిశీలన బృందం సోమవారం ఉంగుటూరు మండలం నారాయణపురం చేరుకుని ముందుగా గొట్టుముక్కల సత్యనారాయణరాజు పొలంలో దెబ్బతిన్న వరి పంటను పరిశీలించింది. పంట నష్టాలను గురించి అక్కడకు చేరుకున్న రైతులను బృందంసభ్యులుఅడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా యంత్రాంగం తుఫాన్ నష్టాలు , అనంతరం చేపట్టిన పునరుద్ధరణ పనులు, తుఫాను బాధితులకు ఏర్పాటుచేసిన పునరావాస కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను బృందం సభ్యులు పరిశీలించారు. తేమ శాతం కొలిచే యంత్రం ద్వారా దెబ్బతిన్న వరి పంట తేమ శాతం కొలువగా 23.6 శాతంగా తేలింది. దెబ్బతిన్న వరిదుబ్బులను, పాడైన మినుము పంటలు,అరటి, ఉద్యాన పంటలను బృందం సభ్యులు పరిశీలించి వాటి వివరాలను నమోదు చేసుకున్నారు. జిల్లాలో మోంథా తుఫాన్ కారణంగా వ్యవసాయం, అనుబంధరంగాలకు, గృహాలు, విద్యుత్, రోడ్లు, ఇతర నష్టాలను కేంద్ర బృందానికి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వివరించారు. కేంద్ర బృందంతో

- తరువాయి 2లో..

# ప్రజా ఫిర్యాదులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి



**అధికారులకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశం**

**భీమవరం,మేజర్‌న్యూస్ :** స్థానిక కలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణితో పాటు డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, గ్రామ వార్డు సచివాలయం అధికారి వై.దోసిరెడ్డి, డిపిఓ ఎం.రామనాథరెడ్డి, కలెక్టరేట్ ఏవో ఎన్.వెంకటేశ్వరావు ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి వేగవంతంగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పునరావృతం కాకుండా నాణ్యతతోపరిష్కరించాలన్నారు. అర్జీదారుల సమస్యల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 182 ఫిర్యాదులను స్వీకరించడం జరిగింది. కొన్ని అర్జీలు ఈ విధంగా ఉన్నాయి.. ఇందుర్తి దుర్గ భవాని పోడూరు మండలం పండితవల్లూరు గ్రామం. తన భర్త చిన్న వయసులో యాక్సిడెంట్లో

- తరువాయి 2లో..

# తల్లి,తమ్ముడిని హత్య చేసిన యువకుడు

భీమవరం పట్టణాన్ని
కుదిపేసిన అమానుష ఘటన...
మానసిక అనారోగ్యం వల్లనే
హత్యలు జరిగి ఉండొచ్చ : జిల్లా ఎస్పీ






**భీమవరం,మేజర్‌న్యూస్ :** భీమవరం పట్టణంలో సోమవారం వేకువ జామున చోటుచేసుకున్న జంట హత్యలు స్థానికులను దిగ్భ్రాంతికి గురిచేశాయి. సుంకర పద్దయ్య వీధిలో గునుపూటి శ్రీనివాస్ అనే 38 ఏళ్ల యువకుడు తన తల్లి గునుపూటి మహాలక్ష్మి (60), తమ్ముడు గునుపూటి రవితేజ(33)లనుకత్తితో దాడిచేసి హత మార్చిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన ఈ ప్రాంతంలో తీవ్రసంచలనంకలిగించింది. కుటుంబికుల వివరాలప్రకారం,శ్రీనివాస్ కొంత కాలంగా మానసిక అస్వస్థతతో బాధపడుతున్నాడు. తనపై తల్లి, తమ్ముడు వివక్ష చూపుతున్నారన్న అనుమానాలతో తీవ్ర మనస్తాపానికి గురైఈదారుణానికి ఒడిగట్టినట్లు భావిస్తున్నారు. కరోనా సమయంలో వారితండ్రిమృతి చెందడంతో ఫైనాన్స్ వ్యాపారం దెబ్బతిని,

- తరువాయి 2లో..

# చింతలపూడి టీడీపీలో సయోధ్య కుదిరేనా...?

**ఎమ్మెల్యే బడేటి చంటి,గన్ని, 'మందలపు' నకు అధిష్టానం బాధ్యత!**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** చింతలపూడి నియోజక వర్గంలోని మండల పార్టీ, గ్రామ పార్టీ అధ్యక్షుల ఎంపికలో, రెండు చోట్ల కమిటీల ఎంపికలో నాయకుల మధ్యచిన్నచిన్న బేధాభిప్రాయాలు ఉన్నట్టు సమాచారం. ఈక్రమంలోనే నాయకుల మధ్య సమన్వయంకోసం సోమవారం సాయంత్రం ఏలూరులోని జిల్లా

- తరువాయి 2లో..

# ఏలూరు జిల్లాలో మోంథా తుఫాన్ కారణంగా రూ.72 కోట్ల నష్టం

**జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి**




**ఉంగుటూరు, మేజర్‌న్యూస్ :** మోంథా తుఫాన్ కారణంగా ఏలూరు జిల్లాలో 72 కోట్ల రూపాయల విలువైన పంట నష్టం వాటిల్లిందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. ఉంగుటూరు మండలం నారాయణపురంలో తుఫాన్ నష్టాల పరిశీలనకు కేంద్ర ప్రభుత్వం నియమించిన పరిశీలన బృందం పంట నష్టాలను పరిశీలించిన అనంతరం వివరాలను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తనను కలిసిన పాత్రికేయులకు తెలియజేసారు. ఈసందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూజిల్లాలో 5703 హెక్టార్లలో పంటలకు నష్టం వాటిల్లిందని, అధిక శాతం ధాన్యం పంట దెబ్బతిందన్నారు. 17.60 హెక్టార్లలో ఉద్యానవన పంటలు

- తరువాయి 2లో..

# స్వాతంత్ర్య ఉద్యమానికి వందేమాతరం ఓశబ్దతరంగం




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** సర్ సి.ఆర్. రెడ్డి పి.జి. కళాశాల ఆధ్వర్యంలో నవంబర్ 7, 1875న బంకిం చంద్ర ఛటర్జీ స్వరపరచిన స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిగీతం, ఉద్యమానికి మనోబలం తెచ్చిన శబ్ధ తరంగం అయిన వందేమాతరానికి 150 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా సోమవారం సర్ సి.ఆర్.రెడ్డీ పి.జి.కళాశాల నుండి ఫైర్ స్టేషన్ సెంటర్ వరకు పిజి కళాశాల అధ్యాపకులు విద్యార్ధులతో భారీర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న డి.ఎస్.పి. డి. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ వందేమాతరానికి 150 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా భారత దేశం అంతటా ఎంతో ఘనంగా ఒక పండగ వాతావరణంగా జరుపుకోవడం చాలా అనందదాయకం అని,ఈగీతం స్వాతంత్ర్యం రావటానికి ఒక శబ్ధ తరంగంగా ఉపయోగపడి ప్రతి భారతీయుడిలో పోరాట స్ఫూర్తిని, మనో బలాన్ని, మనో ధైర్యాన్ని నింపిన గీతం అని, ఈ గీతాన్ని ప్రతీ వాడా, ప్రతీ పల్లె లో అందరికి వినిపించేదిగా పాడాలని దీనివలన యువతలో దేశ అభివృద్ధి పట్ల భాద్యత పెరుగుతుంది అని అభివర్ణించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన సర్ సిఆర్ రెడ్డి పి.జి. కళాశాల కరస్పాండెంట్ కానాల శ్రీనివాసరావును, డైరెక్టర్ డా.విఆర్ఎస్ బాబు యలమర్తిను,కార్యక్రమ కో-ఆర్డినేటర్ డా. తేర రాజేష్‌ను, ర్యాలీలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్ధులను అభినందించారు.

ముందుగా పిజి కళాశాల కరస్పాండెంట్ కానాల శ్రీనివాసరావు జాతీయ జెండాను ఊపి ర్యాలీ ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కె ఎ రామరాజు మాట్లాడుతూ వందేమాతర గీతం రచించిన బంకిం చంద్ర ఛటర్జీ బ్రిటీష్ పాలనలో ఆయన పడిన అవమాన గాయంనుంచి పుట్టుకొచ్చిన గీతమే అన్నారు. పిజి కళాశాల డైరెక్టర్ డా విఆర్ ఎస్ బాబు మాట్లాడుతూ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు సమస్త జాతిని మేలు కొలిపి ఒకటిగా చేసిన మహోద్యమ సమర నినాధమే మన వందేమాతరం అని అన్నారు. ఈసందర్భంగా బంకిం చంద్ర ఛటర్జీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాం డెంట్ కానాల శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ డా. కె.ఏ.రామరాజు,డైరెక్టర్ డా. విఆర్ఎస్ బాబు యలమర్తి, కార్యక్రమ కో-ఆర్డినేటర్ డా.తేరా రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ కె విశ్వేశ్వరరావు, యం ఉపేంద్ర, వివిధ విభాగాధిపతులు ఏ.విజయ్ కుమార్,డా.ఆర్. శ్రీనివాసరావు, డా.జి.రాము,యం.రత్నాకర్, యం.రాజు పిజి లైబ్రెరీ సిబ్బంది జి రోజాకుమారి, కె కుసుమ కుమారి, అద్యాపకులు విద్యార్థినీ విద్యార్ధులు పాల్గొన్నారు.

# చింతలపూడి టీడీపీలో సయోధ్య కుదిరేనా...?

మొదటిపేజి తరువాయి

పార్టీ కార్యాలయంలో పార్టీ అధిష్టానం నియమించిన నాయకులతో నియోజకవర్గ ముఖ్య నేతలు సమావేశం అయ్యారు.అధిష్టానం నియోజకవర్గ నేతల మధ్య సమన్వయం కోసం జిల్లా పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటితో పాటు ఏపీ సైన్స్ అండ్ టెక్నాలజీ ఛైర్మన్, జోన్-2 పార్టీ కో - ఆర్డినేటర్ మందలపు రవికి బాధ్యతలు అప్పగించింది. ఈ క్రమంలోనే ఈ ముగ్గురితో పాటు ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్, నియోజకవర్గ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, మున్సిపాల్టీ, నగర పంచాయతీకి చెందిన ముఖ్యనేతలతోపై ముగ్గురు నేతలు విడివిడిగా మాట్లాడి అభిప్రాయాలు తీసుకున్నారు. ఈ నేతలు ఇక్కడే నియోజకవర్గ నేతలను సమన్వయం చేస్తారా?లేదా?వీరి అభిప్రాయాలను అధిష్టానంకు నివేదిస్తారా? నాయకుల మధ్య సమన్వయం కుదురుతుందా? అనే విషయం వేచి చూడాల్సిందే.

# తల్లి,తమ్ముడిని హత్య చేసిన యువకుడు

మొదటిపేజి తరువాయి

కుటుంబం ఆర్ధిక ఇబ్బందులను ఎదుర్కొందనిస్థానికులు చెబుతున్నారు.శ్రీనివాస్, రవితేజ ఇద్దరికీ వివాహాలు కాలేదని, కుటుంబం పెద్దగా బయటివారితో సంబంధాలు నడపకపోవడం, చాలా సంయమనం పాటించే కుటుంబమని పొరుగువారు తెలిపారు. వీరికి ఒక సోదరి ఉండగా, ఆమె వివాహం అయి బెంగళూరులో నివసిస్తోంది.ఘటన సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఘటన స్థలాన్ని సందర్శించారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ సహాయంతో కీలక ఆధారాలను సేకరించారు. వన్‌టౌన్ పోలీసుల వద్ద కేసు పురోగతిని అడిగి తెలుసుకున్నారు.

ఎస్పీ అస్మి మాట్లాడుతూ, "కుటుంబ సమస్యలు, నిందితుడి మానసిక సమస్యలు ఈ హత్యలకు కారణమై ఉండొచ్చని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. కేసును అన్ని కోణాల్లో వేగంగా, పారదర్శకంగా దర్యాప్తు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించాం" అన్నారు. నిందితుడిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ఈ దారుణ ఘటనతో భీమవరం పట్టణం ఒక్కసారిగా షాక్‌కు గురైంది.ఈ కేసు తీవ్రత దృష్ట్యా, జిల్లా ఎస్పీ దర్యాప్తు అధికారులకు తక్షణమే, కేసును అన్ని కోణాల్లో వేగవంతంగా, పారదర్శకంగా దర్యాప్తు చేయాలని, నిందితుడిపై చట్టపరంగా కఠిన చర్యలుతీసుకోవాలని ఆదేశించారు.జిల్లా ఎస్పీవెంట భీమవరం డీఎస్పీ ఆర్.జయ సూర్య , జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ కె.వి.వి.ఎన్ సత్యనారాయణ ,మరియు భీమవరం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం. నాగరాజు ఉన్నారు.

# ప్రజా ఫిర్యాదులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

మొదటిపేజి తరువాయి

చనిపోయారని,తనకు 7,9 సంవత్సరముల ఇద్దరు పిల్లలుతో కూలిపని చేసుకుంటూ జీవించుచున్నాని తెలిపారు. తన భర్త చనిపోయిన తరువాత ప్రభుత్వం నుండి ఎటువంటి బీమా సహకారం అందలేదు అని ఇంటర్మీడియట్ చదువుకున్నాను, దయచేసి ఉద్యోగము గాని, ప్రభుత్వ ఆర్థిక సహాయం గాని అందించాలని ఫిర్యాదులో కోరారు. శరకణం పార్వతి అత్తిలి మండలం లక్ష్మీనారాయణ పురం నుండి, ఐదు నెలలుగా ప్రభుత్వ రేషన్ బియ్యం రావడం లేదు కారణం తెలియదు తహాసిల్దార్ కార్యాలయంకు వెళ్ళగా టైం పడుతుంది అంటున్నారు. రేషన్ బియ్యం ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. పాలపర్తి మార్కు రాజు, భీమవరం మండలం మెంటేవారి తోట, నెల రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు విద్యుత్, మున్సిపల్ అధికారులకు తెలిపిన పట్టించుకోవడం లేదు వీధీ దీపాలు వెలిగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఉండ్రాజవరపు చల్లారావు వీరవాసరం మండలం కొనితివాడ గ్రామం, వీరవాసరం మండలం నవుడూరు గ్రామం సెంటర్ కు నిత్యం చుట్టుపక్కల గ్రామాల ప్రజలుతో రద్దీగా ఉంటుంది, రోడ్డుకి ఇరుపక్కల ఆక్రమించుకుని వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ట్రాఫిక్ అంతరాయం కలిగి ప్రజలు ఇబ్బందులు గురి అవుతున్నారు. ఆక్రమణలు తొలగించే చర్యలు చేపట్టాలని ఫిర్యాదులో కోరారు. మార్లపూడి చా%శీ%టియ్య, తాడేపల్లిగూడెం మండలం చిన్న తాడేపల్లి నుండి వృద్ధుడును అని కూడా చూడకుండా తన కుమారుడు తనపై దౌర్జన్యం చేసి నివాసముంటున్న ఇల్లు తన దగ్గర ఉన్న కొంత నగదును కాజేసి చిత్రహింసలు పెడుతున్నాడు దయచేసి చర్యలు తీసుకోని తన కుమారుడు బారి నుండి కాపాడాలని కోరారు.

గుత్తుల సత్యవతి గణపవరం మండలం వెంకట్రాజపురం గ్రామం తనకు ఉన్న నాలుగు సెంట్లు భూమిని సరిహద్దులు వారు పూర్తిగా ఆక్రమించుకున్నారు. ప్రభుత్వం సర్వే చేయించి తన భూమి ఇప్పించి న్యాయం చేయాలని కోరారు.

7) చదలవాడ శేఖర్ బాబు, తణుకు మండలం ముద్దాపురం గ్రామం 90 శాతం వికలాంగత్వం సర్టిఫికెట్ ఉన్నప్పటిక వికలాంగ పెన్షన్ కొరకు దరఖాస్తు చేసుకోగా సచివాలయంలో ఎటువంటి సమాధానము చెప్పడం లేదు దయచేసి వికలాంగ పెన్షన్ ఇప్పించగలరు అని కోరారు.

ఈ సమావేశంలో వివిధ శాఖ జిల్లా అధికారులు, వయోవృద్ధుల సంక్షేమం ట్రిబునల్ మెంబర్ మేళం దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# మరి కొన్నాళ్ళు ఇంతే!

మొదటిపేజి తరువాయి

ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సీనియర్. ఇదిలావుండగా ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్ష పదవికి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి, కొక్కిరిగడ్డ జయరాజు, జయ్యవరపు శ్రీరామమూర్తి, శ్యామ్ చంద్ర శేషు పోటీ పడ్డారు. అయితే మాజీ ఎమ్మెల్యే, అప్కాబ్ చెర్మన్ గన్ని వీరాంజనేయులు, ఏలూరు ఏమ్మెల్యే బడేటి చంటి పేర్లు పై ఇప్పటికి సుదీర్ఘ చర్చ జరిగింది. వీరిద్దరూ తో పాటు కైకలూరుకి చెందిన బీసీ నేత నరసింహ రావు పేరు ఆకస్మికంగా ముందుకు వచ్చింది. ఈ ముగ్గురు పేర్లతో పార్టీ ఐవిఆర్ఎస్ ద్వారా అభిప్రాయ సేకరణ జరిపారు. రెండు విడతలుగా ఈ అభిప్రాయ సేకరణ పూర్తి చేశారు. సామాజిక వర్గాల వారీగా సమతుల్యత లో భాగంగా ఏలూరు జిల్లా లో అభిప్రాయ సేకరణ జరిగినట్టియింది. ఇంకోవైపు

పశ్చిమ లోను ఇదే పద్ధతి పాటించారు. ప్రస్తుత జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు, కోళ్ల నాగేశ్వరావు, మెంటే పార్థసారధి వంటి వారి పేర్లు పై భారీ చర్చ సాగింది.

పశ్చిమ లో మంత్రి నిమ్మల రామానాయుడు, డిప్యూటీ స్పీకర్ రఘు రామ కృష్ణంరాజు, పొలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ తో సహ తణుకు ఎమ్మెల్యే రాధ కృష్ణ ఉన్నారు. అయితే ఇప్పటికే వీరంతా కూడా తమ అభిప్రాయాలూ తెలిపారు.అయితే విశాఖలో జరుగు తున్న పెట్టుబడులు సమావేశం అత్యంత కీలకం కావటం, ఈ మధ్యన లండన్ పర్యటన వెళ్లి రావటం తో పార్టీ అధినేత చంద్రబాబు బిజీ గా మారటం తో జాప్యం అనివార్య మైనట్టు సీనియర్ లు సర్ది చెపుతున్నా క్యాడర్ మాత్రం ఇంకా అసంతృప్తి లో ఉంది. మళ్ళీ ఇప్పుడు ఎమ్మెల్యే ల అభిప్రాయాలూ సేకరించలనడం కూడా ఇంకా తికమక చేస్తుంది.

# నారాయణపురంలో పంట నష్టాలను పరిశీలించిన కేంద్రబృందం

మొదటిపేజి తరువాయి

పాటు వ్యవసాయ శాఖ కమీషనర్ ఢిల్లీరావు, ప్రభృతులు ఉన్నారు.అనంతరం కేంద్ర బృందం తూర్పుగోదావరిజిల్లా బయలుదేరి వెళ్ళింది. జిల్లాజాయింట్ కలెక్టర్ ఎం.జె.అభిషేక్‌గౌడ, ఏలూరు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా,ఉద్యానవనాల అధికారి షాజా నాయక్, తహసీల్దార్ పూర్ణారావు,ఎంపిపి ఘంటా శ్రీలక్ష్మి, సర్పంచ్ టి.అలకానంద,ఎంపిటిసి మహాలక్ష్మి, ప్రభృతులు పాల్గొన్నారు.కేంద్ర పరిశీలన బృందంలో కేంద్ర వ్యవసాయ శాఖ, రైతు సంక్షేమ శాఖ డైరెక్టర్ డా.కె.పొనుసామి, సెంట్రల్ వాటర్ కమిషన్ డైరెక్టర్ శ్రీనివాసు బాత్రి, కేంద్ర విద్యుత్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ ఆర్తీ సింగ్,కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మనోజ్ కుమార్ మీనాలు సభ్యులుగా ఉన్నారు. ముందుగా కేంద్ర బృందం సభ్యులకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు.

# ఏలూరు జిల్లాలో మోంథా తుఫాన్ కారణంగా రూ.72 కోట్ల నష్టం

మొదటిపేజి తరువాయి

దెబ్బతిన్నాయని, బొప్పాయి, అరటి పంటలు ఎక్కువగా దెబ్బతిన్నాయన్నారు.జిల్లా యంత్రాంగం తీసుకున్న ముందస్తు జాగ్రత్త చర్యలకారణంగా జిల్లాలో తుఫాన్ కారణంగా ఎటువంటి ప్రాణ నష్టం సంభవిం చలేదన్నారు.19 ఇళ్ళు దెబ్బతిన్నాయని, ఒక గేదె,4గొర్రెలు మరణించాయ న్నారు. లోతట్టు ప్రాంతాలలో నివసించే 3422 మంది ప్రజలను తుఫాను పునరావాస కేంద్రాలకు తరలించి, భోజన, వసతి సౌకర్యాలు కల్పించామన్నారు. తుఫాన్ అనంతరం పునరావాస కేంద్రాల నుండి వెళ్లే ప్రజలకు నిత్యావసర సరుకులతో పాటు, కుటుంబానికి 3 వేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించామన్నారు. జిల్లాలో పంట నష్టాలను పరిశీలించేందుకు కేంద్ర బృందం నియమించిన పరిశీలనా బృందం ఉంగుటూరు మండలంలోని నారాయణపురం దెబ్బతిన్న పంటపొలాలను పరిశీలించిందని, జిల్లాలో తుఫాన్ కారణంగా జరిగిన వివిధ నష్టాలపై జిల్లా యంత్రాంగం ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ ను, కుళ్ళిన వరిదుబ్బులు, దెబ్బతిన్న ఉద్యానవన పంటలను బృందం సభ్యులు పరిశీలించారన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. జె. అభిషేక్ గౌడ, జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, ఏలూరు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, ప్రభృతులు పాల్గొన్నారు.

# భార్యపై అనుమానంతో ఆమెను,బావమరిదిని, మామను కత్తితో నరికిన భర్త.. ముగ్గురి పరిస్థితి విషమం



**పాలకోడేరు,మేజర్‌న్యూస్** :భార్యపై అనుమానం పెంచుకున్న శాడిస్ట్ భర్త భార్యను, అడ్డు వచ్చినమామ ను, బావమరిది నీ తెగ నరికిన సంఘటన ఇది.పోలీసుల కథనం ప్రకారం పాలకోడేరు పోలీస్ స్టేషన్ పరిధిలోని గొల్లలకోడేరు శివారు తుమ్మలగుంట పాలెంకు చెందిన కడలి సత్యనారాయణ తన కూతురు శ్రీ లక్ష్మీ ని 17 ఏళ్ల క్రితం అత్తిలి మండలం మంచిలిలికి చెందిన విరవల్లి రామచంద్రరావు ఇలియాస్ చందుకు ఇచ్చి వివాహం చేశారు..చందు తరచూ ఖత్తర్ వెళ్ళి వస్తూ ఉండేవాడు.ఈ నేపధ్యం లో భార్యపై అనుమానం పెంచుకున్నాడు. రెండు సార్లు పెద్దల్లో పెట్టీ పరిష్కారం చేసుకున్నారు అయితే మూడేళ్ల నుంచి ఎక్కువగా తిట్టడం.కొట్టడం చేస్తుండేవాడు. కూతురు మహేశ్వరి కి కత్తి చూపి మీ అమ్మను ఎలాగైనా చంపేస్తాను అని బెదిరిస్తుండటం తో ఆ విషయం తాత కడలి సత్యనారాయణకు చెప్పింది.దాంతో భయపడ్డ తాత కూతురు శ్రీలక్ష్మి నీ తన ఇంటికి తీసుకొచ్చాడు. ఈ మద్యలో పాలకోడేరు.అత్తిలి పోలీసులు చందుకు కౌన్సిలింగ్ కూడా ఇచ్చారు అయినా చందు లో ఏమాత్రం మార్పురాలేదు.ఈ నేపధ్యంలోఈ నెల 9వ తేదీ రాత్రి 8..9 గంటల మద్యలో చందు పెద్ద కత్తి తో వచ్చి బయట వాకింగ్ చేస్తున్న భార్య శ్రీలక్ష్మి భుజంపై నరికాడు. అడ్డం వచ్చిన మామ సత్యనారాయణను, బావమరిది రాజేష్ ను కూడా ఇష్టం వచ్చినట్లు నరికాడు.చుట్టుపక్కల వారు వచ్చి ముగ్గుర్ని భీమవరం ప్రైవేట్ ఆసుపత్రిలో 108 అంబులెన్స్‌లో చేర్పించి చికిత్స చేయిస్తున్నారు. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని ఎస్ఐ రవివర్మ తెలిపారు. మామ కడలి సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

# హెూం గార్డుపై దాడి - 9 మందిపై కేసు నమోదు



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** ఈనెల 8 తేదీ రాత్రి 9 గంటల తర్వాత యలమంచిలి మండలం ఆర్యపేట గ్రామం పెదపేటలో రోడ్డుపై కొంతమంది వ్యక్తులు బహిరంగంగా మద్యం త్రాగుతూ గొడవచేస్తూ న్యూసెన్స్ చేస్తున్నారని యలమంచిలి పోలీస్ స్టేషన్ కు సమాచారం వచ్చింది. ఈ నేపథ్యంలో హెూం గార్డు దిగమర్తి సత్యనారాయణ అక్కడికి వెళ్లారు. న్యూసెన్స్ చేస్తున్న జల్లి విజయరాజు, పెద్దపాటి హరికృష్ణ, యల్లమిల్లి సతీష్, తరపట్ల బద్రి, వర్ధనపు మధు బాబు, తరపట్ల కిరణ్, జల్లి సూర్య కిరణ్, తరపట్ల రాజేష్, బుడితి రమేష్ లను మందలించారు. దీంతో వీరంతా హెూం గార్డును తిట్టి, సెల్ ఫోన్ లాక్కుని, అతనిపై దాడి చేశారని హెూం గార్డు దిగమర్తి సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు పై యలమంచిలి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. వారిని కోర్టులో హాజరు పరిచారు. ఈ సంఘటనకు సంబందించిన వివరాలు నరసాపురం డీఎస్పీ జి. శ్రీ వేద యలమంచిలి పోలీస్ స్టేషన్‌లో సోమవారం వెల్లడించారు.ఈ కేసులో సకాలంలో చాకచక్యంగా ముద్దాయిలను అరెస్టు చేసిన పాలకొల్లు రూరల్ సీఐ జి. శ్రీనివాస్, యలమంచిలి ఎస్సై కె.గుర్రయ్య, హెడ్ కానిస్టేబుల్ ఎస్. శ్రీనివాసరావు, బి.బాలాజీ, ప్రసాద్, రామకృష్ణ, నాగ దుర్గారావు,నరేంద్ర లను నరసాపురం డీఎస్పీ జి. శ్రీ వేద అభినందించారు.

# పేదలకు దుప్పట్లు పంపిణీ చేసిన రాహుల్ సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు 'జోగాడ'



**యలమంచిలి,మేజర్‌న్యూస్:** రాహుల్ సామాజిక సేవా సంస్థ 19వ వార్షికోత్సవం పురస్కరించు కుని శీతాకాలంలో చలి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని పాలకొల్లు నియోజకవర్గం యలమంచిలి మండలం ఆర్యపేట లో గల పేదలకు రాహుల్ సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు సోమవారం దుప్పట్లు పంపిణి చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్యపేట గ్రామ సర్పంచ్ మేడిది జ్ఞాన మణి,ఆర్యపేట జడ్పీటీసీ మానుకొండ సోమరాజు,వైసిపి యలమంచిలి మండలం ఉపాధ్యక్షులు దొంగ విజయ్ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఉమామహేశ్వరరావు వారి చేతులు మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 19 సంవత్సరాలుగా పేదలకు సేవలంది స్తున్న జోగాడ ఉమామహేశ్వరరావును అభినందించారు.

# జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం సంగతి మరిచారా?



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీలో పారిశుద్ధ్యసిబ్బంది నరకయాతన అనుభవిస్తున్నారని, కమిషనర్ నిర్లక్ష్యంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తపరుస్తున్నారు.సరైన సౌకర్యాలు,పరికరాలు అందుబాటులో లేకపోవడంతో పాటు, నిధుల కొరత, కమిషనర్ నిర్లక్ష్యం వలన పరిస్థితి మరింత దారుణంగాతయారైందనిప్రజలు ఆరోపిస్తున్నారు .రాష్ట్రంలో అత్యధిక పన్నులు వసూలు చేసే పట్టణాల్లో ఇది ఒకటిగా గుర్తింపుపొందింది.అయితే పట్టణఅభివృద్ధి దిశగామున్సిపల్ యంత్రాంగం నిర్లక్ష్యంపై ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరించేందుకు ఉపయోగించే వాహనం 20 రోజులుగా పాడైపోయి నిలిచినా ఇప్పటివరకు దానికి ప్రత్యామ్నాయ సదుపాయం కల్పించకపోవడంపై మునిసిపల్ పారిశుధ్య సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సిబ్బందికి చెత్త సేకరణ పరికరాలు సరఫరా చేయక పోవడం ,ప్రజలకు అవసరమైన బ్లీచింగ్ ఫౌడర్ అందుబాటులో లేకపోవడం వలన పట్టణం మెత్తం అంతా దుర్వాసనతో నిండిపోయి, విషపుకొరలుగా మారిందని ప్రజలు వాపోతున్నారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణలోనే చెత్త వాహనాలను నిలిపి ఉంచి వాటిని మరమత్తు చేయించకపోవడంతో స్థానికల్లో పలు అనుమానాలకు దారి తీస్తోందన్న భావన ఏర్పడింది. ఇప్పటికైనా మునిసిపల్ అధికార యంత్రాంగం స్పందించి, మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైన పరికరాలు, వాహనాలు శుభ్రత సదుపాయాలు కల్పించి సరైన పారిశుధ్య పరిరక్షణ జరిపించితే జంగారెడ్డిగూడెం పట్టణం ఈ దుర్భర స్థితి నుండి బయట పడుతుందని ప్రజల ఆశిస్తున్నారు. మున్సిపాలిటీ లోని పారిశుధ్య పరిస్థితిని స్వయంగా రాజమండ్రిలో ఆర్.జె.డి వచ్చి పరిశీలిస్తే ప్రజల ఆరోగ్యవంతులు అయ్యే అవకాశాలుంటాయని కోరుతున్నారు.దీనిపై మున్సిపల్ కమిషనర్ నీ వివరణ కోసం'సూర్య'డివిజన్ ప్రతినిధిప్రయత్నిస్తే ఆయన అందుబాటులో లేరు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎడవల్లి విద్యార్థిని సంధ్యారాణి ఎంపిక



**కామవరపుకోట,మేజర్‌న్యూస్:** మండలంలోని తూర్పు ఎడవల్లి హైస్కూల్లో 9వ తరగతి విద్యార్థిని మరీదు సంధ్యారాణి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్టు పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు జి.రవి తెలిపారు. మరీదు ధర్మారావు కుమార్తె సంధ్యా రాణి గోపన్నపాలెంలో జరిగిన బాలికల కబడ్డీ సెలక్షన్స్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సంధ్యారాణి ఈ నెల 21 నుంచి కృష్ణా జిల్లా మచిలీపట్నంలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని రవి తెలిపారు. సంధ్యారాణిని పాఠశాల హెచ్‌ఎం అనంతలక్ష్మి కోటేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు.

# సమగ్ర శిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్

## ఎస్‌విజి స్కూల్ ఆకస్మిక తనిఖీ



**పెనుమంట్ర, మేజర్ న్యూస్:** జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పి.శ్యామసుందర్ సోమవారం మధ్యాహ్నం పెనుమంట్ర మండలంలోని శ్రీ వేణుగోపాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సమ్మేటివ్ పరీక్షల జరుగుతున్న తీరును పరిశీలించారు. స్కూలుకు సంబంధించిన అన్ని రిజిస్టర్లు, రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి పాఠశాలకు పీఎం శ్రీ పథకం కింద వస్తున్న నిధులను సక్రమంగా, సకాలంలో మార్గదర్శకాలకు అనుగుణంగా ఖర్చు చేయాలని సూచించారు. స్కూల్లో అమలు చేస్తున్న స్కౌట్స్ అండ్ గైడ్స్ కు సంబంధించిన నేమ్ బోర్డును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం 10వ తరగతి పరీక్షకు సంబంధించి టీచర్లకు పలు కీలక సూచనలు చేశారు. ఆయనతోపాటు అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్, మండల విద్యాశాఖ అధికారి 2 ఉంగరాల నాగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కట్ట మధుసూదన్ రావు, ఎంఆర్‌సి అకౌంటెంట్ రాధాకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు వెంకట నరేంద్ర, త్రివేణి,నరసింహారెడ్డి, సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

# వైసిపి మండల అధ్యక్షులు 'రాయంకుల' ఆధ్వర్యంలో ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ



**కామవరపుకోట, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని ఆర్ అండ్ బీ బంగ్లా వద్ద వైసీపీ ఆధ్వర్యంలో ఈ నెల 12న జరిగే ర్యాలీ పోస్టర్‌ను మండల వైసీపీ అధ్యక్షులు రాయంకుల మంగళవారం ఆవిష్కరించారు. వైసీపీ అధినేత వైఎస్. జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం బుధవారం జరగనుంది. ఈ క్రమంలోనే రాయంకుల మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు అందరూ భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏలూరు జిల్లా వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ కే రామకృష్ణ, కామవరపుకోట గ్రామ టౌన్ ప్రెసిడెంట్ బి.సత్యనారాయణ, ఏలూరు జిల్లా ఎస్సీ, ఎస్టీ కేసెస్ విజిలెన్స్ కమిటీ మాజీ సభ్యులు గుర్రాల రవికుమార్, నానాది సాగర్,తమ్మిశెట్టి సుబ్రహ్మణ్యం, రామన్నపాలెం వైస్ ప్రెసిడెంట్ నాని సతీష్, రామన్నపాలెం గ్రామ వైసీపీ అధ్యక్షులు ఉప్పలపాటి మోహన్‌రావు చింతలపూడి నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షులు మెరుగు బాబురావు, మండల కో అప్షన్ సభ్యులు కరీముల్లా, మండల మేధావులు సంఘం అధ్యక్షులు సాకా వెంకట రత్నం, కుచ్చులపాటి మహేష్, నాగార్జున, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వైసిపి నిరసన




**పోడూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన "కోటి సంతకాల ప్రజా ఉద్యమం"కు ఆచంట నియోజకవర్గంలో శుభారంభం అయింది. ఈ నేపథ్యంలో పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం తూరుపుపాలెం వైయస్ఆర్సీపీ కార్యాలయంలో 'ప్రజా ఉద్యమం' పోస్టర్లనుమాజీ మంత్రి శ్రీరంగనాథ రాజు ఆదేశాల మేరకు నియోజకవర్గ యువ నాయకుడు చెరుకువాడ నరసింహారాజు, నియోజకవర్గ పరిశీలకుడు ఖండవల్లి వాసు, నరసాపురం పార్లమెంట్ ఇన్‌చార్జి ముదునూరి మురళీ కృష్ణం రాజు సోమవారం పోస్టర్ల ఆవిష్కరించారు .ఈ సందర్భంగా నరసింహారాజు మాట్లాడుతూ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పిలుపు మేరకు అక్టోబర్ 10 నుండి నవంబర్ 22 వరకు 60 వేల సంతకాల సేకరణ జరుపుతున్నామని తెలిపారు.నవంబర్ 12న నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ర్యాలీలు, వినతి పత్రాల సమర్పణ, ప్రజల్లో అవగాహన కల్పన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.. నవంబర్ 23న నియోజకవర్గాల నుండి సంతక పత్రాలు జిల్లా కేంద్రాలకు, నవంబర్ 24న జిల్లా కేంద్రాల నుండి పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపించి, అనంతరం గవర్నర్‌కు నివేదనగా అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.ముదునూరి మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రజా నిధులతో నిర్మించిన భవనాలు, ఆసుపత్రులు ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగాలన్నారు. ప్రతి జిల్లాలో నాణ్యమైన విద్య, వైద్యం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖండవల్లి వాసు మండల పార్టీ కన్వీనర్ గూడూరి దేవేంద్రుడు, పిల్లి నాగన్న నల్లిమెల్లి బాబిరెడ్డి,సుంకర సీతారాం పెనుమస్త విశ్వనాథరాజు కర్రీ వేణు బాబు దాట్ల గోపాలకృష్ణరాజు, చంటి రాజు, సత్తి విష్ణుకుమార్ రెడ్డి, పోతుమూడి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయురాలు తుమ్మల నిర్మలకు సత్కారం




**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవంకు సంబంధించిన గురుదేవో భవ నేషనల్ అవార్డులు ప్రధోన్సవం కార్యక్రమం హైదరాబాద్ సుందరయ్య విద్యా కేంద్రం నందు శ్రీ ప్రగతి పౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. ఈ సంస్థ వారు గత 15 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం అంతర్జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి, వారిని సత్కరించి గౌరవించడం వారి సంప్రదాయం అందులో భాగంగా ఈ సంవత్సరం అవార్డుల ప్రధాన ఉత్సవ ప్రధానోత్సవ కార్యక్రమం నికి కార్యక్రమానికి హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఎంపీ ఆర్ కృష్ణయ్య మాల్గాజగిరి డిసిపి ఎస్‌వెంకట రమణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు జంగారెడ్డిగూడెం మండలం రామచంద్రపురం ఎంపీ టీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలకు తుమ్మల నిర్మలను సత్కరించారు. ఈమె గత 23 ఏళ్ల ఉపాధ్యాయ వృత్తిలో వారు చేసిన సేవలను గుర్తించి ఆమెను ప్రత్యేకంగా హైదరాబాద్ ఆహ్వానించి,ప్రశంసా పత్రం, షీల్డ్ ఇచ్చి సత్కరించారు. హెడ్ మిస్ట్రెస్ తుమ్మల నిర్మలను సోమవారం పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

## 13న జరిగే లోక్ అదాలత్‌ను ఉపయోగించుకోవాలి



భీమడోలు, మేజర్‌న్యూస్: భీమడోలు కోర్టు వేదికగా డిసెంబర్ 13వ తేదీన నిర్వహించే. జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమ సేవలను వినియోగిం చుకోవాలని భీమడోలు లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్పర్సన్ ఎస్ ప్రియదర్శిని కోరారు. భీమడోలు కోర్టు పరిధిలోని భీమడోలు ,ద్వారకా తిరుమల, దెందులూరు మండలాలకు చెందిన ప్రజలు కార్యక్రమసేవలను వినియోగించు కోవచ్చునన్నారు. ఇదే క్రమంలో రాజీ మార్గం ద్వారా కేసుల పరిష్కారం, ఇతర అంశాల గురించివివరించారు.కోర్టు ద్వారా గత సెప్టెంబర్ నెలలో నిర్వహించిన లోక్ ఆదాలత్ ద్వారా 86 కేసులు పరిష్కారమయ న్నారు.ఇదే క్రమంలో డిసెంబర్ నెలలో నిర్వహించే లోక్అదాలత్ ద్వారా ,158 కేసుల వరకు పరిష్కారం అయ్యేందుకు అర్హమైనవిగా గుర్తించామన్నారు.

# జై భీమ్ యువసేనచే ఆర్థిక సహాయం అందజేత



**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** స్థానిక బ్యాంకు వీధికి చెందిన పచ్చిపులుసు కాశీ విశ్వనాథ్ కుమారుడు, మోహిత్ వెంకట్ సూర్య గుప్తా ఐదు నెలల క్రితం ఒక కారు ప్రమాదంలో కాలు విరగడంతో,ఆరు నెలలు మంచానికి పరిమితమై స్కూల్‌కి కూడా దూరమయ్యాడు.ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు, వీరిని గుర్తించి జై భీమ్ యువసేన ఫౌండేషన్ జై భీమ్ యువసేన ఫౌండేషన్ సభ్యులు గాంధీ సోమవారం రూ 12వేల ఆర్థిక సహాయం అందించడం జరిగింది .జైభీమ్ యువసేన ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, జాతీయ సేవ అవార్డు గ్రహీత గెడ్డం సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ నీతులు చెప్పే లక్ష నాలుకల కంటే సాయం చేసే ఒక చేయి చాలా గొప్పది అని నిరూపిస్తున్న ఫౌండేషన్ సభ్యులందరూ చిరు ఉద్యోగులే, కష్టజీవులే తన తోటి వారి బాధను చూసి చలించిపోయే మంచి మనసులు ఉన్న సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. అదేవిధంగా ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, మానవతావాది రాయపూడి భవానీ ప్రసాద్ మాట్లాడుతూ .లిపదిమంది చెప్పుకునేంత డబ్బు నీ దగ్గర లేకపోయినా కష్టంలో ఉన్నవారికి సాయం చేసే మంచితనం లిఉంటే మిమ్మల్ని మించిన లిఐశ్వర్యవంతులు ఉండరు అని ఈ సందర్భంగా సభ్యులందరినీ అభినందించారు. జై భీమ్ యువసేన ఫౌండేషన్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు బుంగ సంసోన్, రావి అబ్రహం, వర్ధనపు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## గోడ కృంగిపోవడంతో ప్రదక్షిణలు నిలిపివేయాలి

పాలకొల్లు, మేజర్ న్యూస్: శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానము నందు భక్తులు ప్రదక్షిణ చేయకుండా చర్యలు తీసుకోవాలని పురావస్తు ఏ.డి తిమ్మరాజు దేవస్థానం కార్యనిర్వాహన అధికారిని కోరారు, , మండపం వెలుపల గోడ కృంగిపోవడంతో గుడి లోపల ప్రదక్షిణ చేయకుండా అధికారులు నిలుపుదల చేశారు, గోపురం వెనుక భాగంలో ఉన్న పురావస్తు శాఖ ఏడి కొల్లా బత్తుల తిమ్మరాజు పర్యవేక్షించారు, దేవస్థానం పురావస్తు శాఖ సంయుక్తంగా అధికారులు మాట్లాడుకునీ గోడను తొలగించాలని, ప్రదక్షిణలు నిలుపుదల చేయాలని ఆ ప్రాంతాన్ని నిషేధించాలని ఆయన కార్యనిర్వహణ అధికారిని కోరారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రభుత్వ విప్ నాయకర్



**నరసాపురం, మేజర్‌న్యూస్ :** జర్నలి స్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తానని రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ హామీ ఇచ్చారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నరసాపురం నియోజకవర్గ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నాయకర్‌కు సత్కారం చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు, అర్హులైన వారికి అక్రిడిటేషన్ల మంజూరు తదితర విషయాలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.ఈసందర్భంగా నూతన పాలకవర్గ సభ్యులను ఆయన అభినందించారు. తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, మాజీ ఏఎంసీ చైర్మన్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, ఆర్డీవో దాసిరాజు, తాసిల్దార్ ఐవివి సత్యనారాయణలను ప్రెస్ క్లబ్ తరఫున సత్కరించి మెమొంటోలు అందజేశారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రెస్ క్లబ్ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యతోపాటు విలువలు నేర్చుకోవాలి -ప్రభుత్వ విప్ నాయకర్



**నరసాపురం,మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఐరిస్ ఫ్లోరెట్స్ స్కూల్‌లో సైన్స్‌ఫేర్ ఘనంగా నిర్వహించారు. సోమవారం జరిగినఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ముఖ్య అతిథిగా విచ్చేసి, విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఎమ్మెల్యే నాయకర్ విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రాజెక్టులను పరిశీలించి, వారి సృజనాత్మకత, పరిశోధనాత్మక దృష్టిని ప్రశంసించారు. భవిష్యత్తు భారతదేశాన్ని నిర్మించేది ఇలాంటి చురుకైన యువ మేధావులేనని ఆయన పేర్కొన్నారు. సైన్స్ విద్య ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమని, ప్రతి విద్యార్థి విజ్ఞానంతో పాటు విలువలను కూడా అలవర్చుకోవాలని సూచించారు. ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ, సైన్స్‌ఫేర్ విజయవంతంగా నిర్వహించినందుకుఅందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కస్తూరిబా హైస్కూల్ ప్రధానోపాధ్యా యులు నల్లంరాజు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ సంతకాల సేకరణ



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :**పేదలకు విలువైన వైద్యం కోసం కృషి చేసిన వైసీపీ పార్టీ అధినేత, గత ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయంను బల పరచాలని పెనుమంట్ర వైసిపి నాయకులు అన్నారు. సోమవారం రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరే కంగా కోటి సంతకాల పిలుపుమేరకు, ఆచంట నియోజకవర్గ మాజీ మంత్రి చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు ఆదేశానుసారం, జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన 17మెడి కల్ కాలేజీలను ప్రభుత్వమే పూర్తి చేసి నిర్వహించాలని కోరుతూ, కోటి సంతకాల కార్యక్రమం మండల కేంద్రం రజక పేటలో ప్రారంభించారు. పెనుమంట్ర, గరువు పంచాయతీల పరిధిలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక వైసిపి నాయకులు, గ్రామ సర్పంచ్ తాడిపర్తి ప్రియాంక,ఉప సర్పంచ్ భూపతిరాజు వెంకట శ్రీనివాసరాజు,టౌన్ అధ్యక్షులు తేతలి సుధీర్ రెడ్డి, టి. ప్రసన్న కుమార్ తదితరులు నాయకత్వం వహించారు.ప్రజలు ఉత్సాహంగా కోటి సంతకాల సేకరణలో పాల్గొన్నారు.

# విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలి





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరులోని ఎం.పీ.పీ.ఎస్ వైయస్సార్ నగర్ పాఠశాలను సందర్శించిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ షేక్ చాన్ అహ్మద్ రజాక్. ప్రభుత్వం అందజేసిన ఆర్వో సిస్టంకు అవసరమైన వాటర్ స్టోరేజ్‌కు 1000 లీటర్ల నాలుగు లేయర్స్ ఆశీర్వాద్ కంపెనీకి సంబంధించిన 9వేల రూపాయల విలువైన వాటర్ ట్యాంక్‌ను హైదరాబాదులో సాఫ్ట్వేర్ ఇంజనీర్ పనిచేయుచున్న షేక్ చాన్ అహ్మద్ రజాక్ (యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు, ఏలూరు స్మార్ట్ సిటీ లైన్స్ క్లబ్ అధ్యక్షులు షేక్ ముస్తఫా అలీ కుమారుడు) గతంలో అందజేశారు. సోమవారం ఆయన పాఠశాల సందర్శించి విద్యార్థులతో బాగా చదువుకోవాలని, ఉన్నత స్థితిలోకి వచ్చి తల్లిదండ్రులకు గ్రామానికి సేవ చేయాలని కోరారు. అనంతరం విద్యార్థులకు బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అహ్మద్ రజాక్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయిని చిట్టి లక్ష్మి, జీజేఏ స్టీవెన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ఏలూరు జిల్లా అధ్యక్షులు షేక్ ముస్తఫా ఆలీ , పూర్వపు ఏలూరు స్మార్ట్ సిటీ లైన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ మార్గాన్ని శ్రీనివాసరావు , లైన్స్ క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ లయన్ విజిఎంవిఆర్ కృష్ణారావు పాఠశాల సీనియర్ ఉపాధ్యాయిని పైడి లక్ష్మి,జరీనా టీచర్ కిరణ్ కుమారి టీచర్ మొదలగువారు పాల్గొన్నారు.

# పురుగుమందులు లేని కాయగూరలను వాడాలి

## - ఏడిఏ ప్రసాద్



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :**ప‌కృతి వ్యవసాయం ద్వారా పండించిన కాయగూరలు తినడం వల్ల ప్రజలు ఆరోగ్యంగా ఉండ వచ్చని వ్యవసాయశాఖ ఏడీఏ ప్రసాద్ అన్నారు. సోమ వారం స్థానికసబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయం ఏర్పాటు చేసిన మార్కెటింగ్ స్టాల్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం సిబ్బంది వారి పొలాలు అనుకోని ఉన్న గట్లపై కాయగూరలు, ఆకుకూరలు పండిస్తారన్నారు. ఈవ్యవసాయంలో సిబ్బంది ఎటువంటి పురుగు మందులు,రసాయనలు వాడకుండా పండిస్తారన్నారు. వాటిని ప్రతి సోమవారం సబ్ కలక్టర్ ఆఫీస్ వద్ద మార్కెటింగ్ చేస్తున్నారని ప్రకృతి సిద్ధంగా పండించిన వాటిని ఆహారంలో తీసుకోవడం వల్ల ఆరోగ్యం బాగుటుందన్నారు. రసాయనలు ఉపయోగించి పండించే కాయగూరలు తినడం వల్ల ప్రజలు క్యాన్సర్ వంటి రోగాలు బారిన పడుతున్నారని ప్రసాద్ అన్నారు. ఈ స్టాల్‌ను ప్రజలు వినియోగించుకోవాలని సూచించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం ఇంచార్జ్ ఎస్. మాధవి,ప్రకృతి వ్యవసాయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అటవీ అమరవీరుల దినోత్సవం



**కొయ్యలగూడెం,మేజర్ న్యూస్ :**అమరవీ రులారా మీకు జోహార్లు దుండగుల చేతిలో అసువులు బాసి అమరులైన వీరు లారా మీ ప్రాణం త్యాగాలకు ఇవే మా నివాళులు అర్పిస్తున్నాం. అని డి.ఆర్.వో. ప్రభాకర్ అన్నారు.ఈ సందర్భంగా అమరవీరుల దినోత్స వం కన్నాపురం అటవీ క్షేత్రాలయం వద్ద కార్యాలయ సిబ్బందితో ఘనంగా నిర్వహిం చారు. అనంతరం అధికారులు అమరవీరులను స్మరించుకుంటూ కొద్ది నిమిషాలు మౌనం పాటించారు అనంతరం గ్రామంలో ర్యాలీ కార్యక్రమాన్ని మెయిన్ సెంటర్లో తోటి సిబ్బందితో మానవహారాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎఫ్.ఎస్.ఓ.లు పోసా రావు, కరీం,ఎఫ్.బి.ఓ.లు, ప్రొటెక్షన్ హెల్పర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# టైలర్ రాజేష్‌కు యూనియన్ తరపున ఆర్థిక సహాయం



**కొయ్యలగూడెం,మేజర్ న్యూస్ :**ఇటీవల తలకు సంబంధించిన వ్యాధి బారిన పడి అనారోగ్యానికి గురైనటువంటి కన్నాపురం గ్రామానికి చెందిన మిషన్ టైలర్ రాజేష్‌కు మానవతావాదులు స్వచ్ఛంద సేవా సంస్థలు వారు మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరు బాధితుడికి ఆర్థిక సహాయాన్ని అందించాలని శ్రీ విలియం ఓం గణపతి రామా టైలర్స్ సేవా సంఘం అధ్యక్షులు తాడిగడప ఆంజనేయరాజు అన్నారు. ఈ సందర్భంగా సోమవారం రాజేష్ ఇంటి వద్ద సహచర పోటీ టైలర్స్‌తో కలిపి బాధితుడికి 5000 రూపాయల సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో పలువురు టైలర్స్ వారు పాల్గొన్నారు.

# టెన్నిస్ క్రీడతో పెరగనున్న ఆయుష్





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:**కాస్మో స్పోర్ట్స్ కాంప్లెక్స్ సారధ్యంలో క్రీడలకు ఇస్తున్న ప్రోత్సాహం అభినందనీయమని నరసాపురం ఆర్డీవో దాసిరాజు చెప్పారు. ఆల్ ఇండియా సీనియర్ ర్యాంకింగ్ వెటరన్ టెన్నిస్ టోర్నమెంట్ ను సోమవారం రాత్రి ఆయన ప్రారంభించారు ఈసందర్భంగా సభలో ఆయన మాట్లాడుతూ గతంలో రాష్ట్రస్థాయి చదరంగం షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించడమే కాకుండా క్రీడాకారులకు శిక్షణ కూడా ఇచ్చారని గుర్తు చేశారు. స్వర్గీయ బుద్ధ అవతారం రాజు టెన్నిస్‌కు ఎనలేని కీర్తి తెచ్చారని ఆయన టెన్నిస్ పోటీలు ఉన్నంతవరకు ఆయన కీర్తి ఉంటుందని సభకు అధ్యక్షత వహించిన పోటీల చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు చెప్పారు. పోటీల నిర్వహణకు ప్రతి ఏడాది బుద్ధావతారం రాజు కుమారుడు వర్మ 5 లక్షల చొప్పున ఇస్తున్నారని చెప్పారు. అధికారులు పగలు పనిచేసి ఒత్తిడికి గురి కావటం వలన టెన్నిస్ ఆడటం ద్వారా తదుపరి పని చేయడానికి ఉత్సాహం ఉంటుందని ఇన్కమ్ టాక్స్ అధికారి వెంకట్ నాయక్ చెప్పారు.ఇంకా జిల్లా ఎడిషినల్ ఎస్పీ కోటేశ్వరరావు, కాస్మో ఉపాధ్యక్షులు సత్యనారాయణ రాజు,బూన్ రాజు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ తండ్రికి నివాళులర్పించిన కొవ్వలి ఫౌండేషన్



**భీమవరం, నరసాపురం, మేజర్‌న్యూస్ :**కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖా మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ తండ్రి కీ.శే.భూపతి రాజు సూర్యనారాయణ రాజు ప్రధమ వర్ధంతి భీమవరంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ రాజు చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజు రామ్మోహన్ నాయుడు సోదరి కొవ్వలి ఫౌండేషన్ ట్రెజరర్ జయలక్ష్మి,సంకు భాస్కర్ నాయుడులు పూలమాలవేసి నివాళులర్పించారు.

# ఈనెల 14 నుండి శాఖా గ్రంథాలయంలో వారోత్సవాలు

**లైబ్రేరియన్ కేజేఎల్ఎస్ కుమారి**



**నరసాపురం,మేజర్‌న్యూస్:** రాష్ట్ర పౌర గ్రంథాలయ సంచాల కులు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్య దర్శి వారి ఉత్తర్వుల మేరకు పట్టణంలో ని ప్రధమ శ్రేణి శాఖ గ్రంధాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహి స్తున్నట్లు గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కేజేఎస్ఎల్ కుమారి తెలిపారు. ఈ సందర్భంగా 14వ తేదీ వారోత్సవాలు ప్రారంభం అవుతాయని, ఆరోజు బాలల దినోత్సవం సందర్భంగా చిత్రలేఖనం పోటీ, 15వ తేదీ పుస్తక ప్రదర్శన, పత్రిక పఠన ముపోటీ వ్యాసరచన పోటీలు, 16వ తేదీ క్విజ్ పోటీలు,17వ తేదీ కవి సమ్మేళనం, పాటల పోటీ,పద్యాల పోటీ వ్యాసరచన పోటీలు,18వ తేదీ వక్తృత్వ పోటీ, చదరంగం పోటీలు 19వ తేదీ మహిళా దినోత్స వం బాలికలకు మ్యూజికల్ చైర్స్ పోటీలు, 20వ తేదీ ముగింపు సభ బహుమతి ప్రధానోత్సవ జరుగుతుందన్నారు.

కావున విద్యార్థిని విద్యార్థులు స్థానిక విద్యాసంస్థల ఉపాధ్యాయులు పుస్తక ప్రియులు పట్టణ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా రీడర్స్ ఫారం పండా త్రినాథ్, గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కేజే ఎస్ ఎల్ కుమా లు కోరారు.

# ఉద్యోగుల సంఘం నాయకుడు జోజి బాబు వర్ధంతి సభ




**నర్సాపురం,మేజర్‌న్యూస్ :**మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకుడు ఈథ జొజీబాబుకి సిఐటియు నివాళు లర్పించింది. సోమవారంస్థానిక పీతల వారి పేటలోని ఆయన స్వగృహం నందు కామ్రేడ్ అమరజీవి ఈథ జొజీ బాబు సంస్మరణ సభను నిర్వహించారు. ముందుగా జొజీ బాబు చిత్రపటానికి పూలమాల వేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కవురు పెద్దిరాజు మాట్లాడుతూ జొజీ బాబు నరసాపురం మున్సిపాలిటీలో శానిటేషన్ మేస్త్రిగా ఉద్యోగం నిర్వహిస్తూ, సిఐటియ సంఘం అనుబంధంగా ఉన్న మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ద్వారా ఉద్యోగ కార్మిక హక్కుల కోసం జరిగిన పోరాటాల్లో చురుకైన పాత్ర పోషించి కార్మికులకు ఉద్యోగులకి అండగా ఉన్నారన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యోగులు కార్మికులు ప్రజా సమస్యల మీద జరిగే ఉద్యమాలు పోరాటాల్లో ప్రజల పక్షాన నిలబడి పనిచేసిన జొజీ బాబు మరణం తీరంలోట అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియ నాయకులు తాడి నాగభూషణం,పాలపర్తి లక్ష్మీనారాయణ,నోములకొండ, నల్లి తామస్,మంచిలి నీలకంతం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమం పోస్టర్లను ఆవిష్కరించిన వైసిపి నాయకులు



**కుకునూర్. మేజర్న్యూస్** :మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈనెల 12వ తేదీన పోలవరం నియోజకవర్గ కేంద్రాల్లో చేపట్టనున్న ర్యాలీకి సంబంధించి ప్రజా ఉద్యమ పోస్టర్లను ఆవిష్కరించి ప్రజా, ఉద్యమ పార్టీలు ప్రజలు స్వచ్ఛంధంగా పాల్గొనాలని వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు తాండ్ర రాజేష్ పిలుపునిచ్చారుఈ సందర్భంగా తాండ్ర రాజేష్ మాట్లాడుతూరాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్ సీపీ ప్రజా ఉద్యమం' పేరిట ఈ నెల 12న నిరసన కార్యక్రమం చేపట్టిందని తెలియచేసారు.కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు,దుర్మార్గ చర్యలపై ప్రజల పక్షాన "వైయస్ఆర్ సీపీ ప్రజా ఉద్యమం' చేపట్టిందన్నారు.ఇందులో భాగంగాఈనెల 12న పోలవరం నియోజకవర్గ బుట్టాయిగూడెం మండలం శివాలయం నుండి తాసీల్దార్ కార్యాలయం నుండి నిరసన ర్యాలీ నిర్వహించి, అధికారులకు వినతిపత్రాలు సమర్పించనున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమములో వైస్ ఎంపీపీ 2 గాడిద రామచంద్రం, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జ్ మల్లేలా చంటి నాయుడు, కుక్కునూరు మండల ప్రధాన కాధ్యదర్శి పగిళ్ల అల్లేశ్, భూపాతి చిన్న రంగరాజు, కుక్కునూరు ప్రసాద్, కొండపల్లి రమేష్, సాయిల ఏసు,sk అమీర్ పాషా, మచ్చ మల్లేష్, కోమాల్లా పవన్, మరియు నాయకులూ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యన్.కే. అష్టాక్షరికి ప్రశంసల జల్లులు



**పెనుగొండ, మేజర్ న్యూస్** :స్థానిక ప్రముఖ కవి, రచయిత, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, సీనియర్ జర్నలిస్ట్ యన్.కే. నాగేశ్వరరావు రచన అష్టాక్షరిమీడియా గ్రూపుల్లో పలువురి ప్రశంసలు అందుకుంటోంది.ఎనిమిది అక్షరాలతో నిండైన అర్ధం వచ్చేలా సాగే అష్టాక్షరులువందలాదిగా యన్.కే.మాస్టారు కలం నుండి వెలువడి పలువురిమన్ననలు అందుకున్నాయి.గడచిన 50 ఏళ్లుగా కవి, రచయితగా సాహితీ రంగంలో,40 ఏళ్లుగా పత్రికా పాత్రికేయ రంగంలో ఉన్న ఆయనకు ఎన్నో విలువైన అవార్డులు లభించాయి.పల్లె గ్రామాల్లో కోడి విశిష్టత తెలిపేలా ఉన్న కోడి ఊరి గడియారం అనే అష్టాక్షరి అందరి హృదయాలను తడిమిందని పలువురు ఆయన్ని మెచ్చుకున్నారు.

# కోర్టు ఆదేశాలతో అక్రమ మద్యం ధ్వంసం



**కైకలూరు,మేజర్న్యూస్ :** స్థానిక, పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా పట్టుబడిన అక్రమ మద్యాన్ని కోర్టు వారి ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, ఆదేశాల మేరకు ధ్వంసం చేశారు. ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, డిఎస్పి డి శ్రావణ్ కుమార్ వారి ఆదేశాల మేరకు, కైకలూరు టౌన్ పోలీస్ స్టేషన్లో నమోదైన ఒక ముఖ్యమైన కేసులో పట్టుబడిన భారీ మొత్తంలో ఉన్న అక్రమ మద్యాన్ని సోమవారం డిస్ట్రక్షన్ ఆర్డర్ ద్వారా ధ్వంసం చేశారు. కైకలూరు టౌన్ సి ఆర్ నెంబర్ 235/ 2023 యు/ఎస్ 34 ( ఏ) మొత్తం 2,945 బాటిల్స్.ఫుల్ బాటిల్స్ (750 ఎం ఎల్ ): 213 బాటిల్స్, క్వార్టర్ బాటిల్స్ (180 ఎంఎల్ ): 2,732 బాటిల్స్ ధ్వంసం చేశారు. ఈ ప్రక్రియలో భాగంగా అధికారుల సమక్షంలో ఈ మద్యం నిల్వలను ధ్వంసం చేయడం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.అవులయ్య (ఎక్సైజ్ సూపరింటెండెంట్) ఎస్.కె రమేష్ (ఎక్సైజ్ సీఐ)కైకలూరు టౌన్ ఎస్ఐ ఆర్ శ్రీనివాస్,(గ్రామ రెవెన్యూ అధికారులు వీఆర్వోలు,మధ్యవర్తులు పాల్గొన్నారు.ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ అక్రమ మద్యం రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలను జిల్లాలో ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. అక్రమ మద్యాన్ని ధ్వంసం చేయడం వలన ఈ కేసులలో న్యాయ ప్రక్రియ పూర్తి అయినట్లు తెలియజేశారు.

# తల్లి ప్రేమ పంచుతూ వచ్చిన గోవులన్నింటికీ పాలిస్తున్న ఆవు



**ఇరగవరం ,మేజర్న్యూస్** : భూమ్మీద సమస్త జీవు లకు అమ్మ తనం ఒక అద్భుతం. దానికి అర్హత ఉండాలి,తల్లిప్రేమకు వెలకట్టలేము, తల్లిని మించిన దైవం లేదు అంటూ మనం రోజూ ఏదో సందర్భంలో వింటుంటాం.

దీనిలో గోవులకు ప్రత్యేకస్థానం ఉంది.సమస్త జీవుల్లో గోమాతకు ఒక ప్రత్యేక స్థానం ఉందనటానికి ఈ దృశ్యమే ఉదాహరణ తణుకు నుండి ఇరగవరం వెళ్లే మార్గంలో ఈ సుందర దృశ్యం సూర్య కెమెరాకి చిక్కింది. సాధారణంగా ఒక ఆవు ఒకటి లేక రెండు పిల్లలకు జన్మనిస్తుంది. కానీ ఇక్కడ కనిపించే దృశ్యం అందుకు భిన్నంగా ఉంది ఇక్కడ పాలు తాగుతున్న ఆవు దూడలన్ని ఆ తల్లికి పుట్టినవి కాదు.వీధులలో తిరిగే అన్ని ఆవులు వచ్చి మార్చి మార్చి పాలు తాగుతున్నాయి. ఈ దృశ్యాన్ని చూస్తున్న చూపరులు ఆశ్చర్యంతో పాటు అమ్మ అమ్మేకదా ఏ జీవికైనా అంటూ గోమాతకు ప్రశంస జల్లు కురిపించారు.

# టాలీవుడ్ నటుడు జోష్ రవి తండ్రి, ప్రముఖ పురోహితులు

### వడగం నాని గుండెపోటుతో మృతి



**పెనుమంట్ర, మేజర్ న్యూస్** :మండలంలోని మార్టేరుకు చెందిన టాలీవుడ్ నటుడు జోష్ రవి తండ్రి, ప్రముఖ పురోహితులు వడగం నాని పంతులు (66) సోమవారం ఉదయం గుండెపోటు వల్ల మృతి చెందారు.ఆయనకు భార్య, ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. పౌరోహిత్యంలో పరిసర గ్రామాల్లో మంచి పేరు తెచ్చుకున్న నాని పంతులకు పలువురు గ్రామస్థులు ఇల్లు కట్టించారు.ఒక కుమారుడు వడగం రవి తెలుగు సినిమాల్లో జోష్ రవి గా ఎదుగు తున్నారు.నాని పంతులు మృతి పట్ల పంచ గ్రామాల్లోని పలువురు సంతాపం తెలిపారు.

## వాసవి క్లబ్ జోన్ ఛైర్మెన్‌గా డాక్టర్ నూలి శ్రీనివాస్



**భీమవరం,నర్సాపురం, మేజర్న్యూస్:** భీమవరంలో ఆదివారంజరిగిన వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ సమావేశంలో నర్సాపురం వాసవి క్లబ్ కు బెస్ట్ ప్రెసిడెంట్, బెస్ట్ సెక్రటరీ బెస్ట్ ట్రెజరర్ అవార్డుల తోపాటు వివిధ విభాగాల్లో 11 అవార్డులు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుతం ప్రెసిడెంట్‌గా ఉన్న డాక్టర్ నూలి శ్రీనివాస్‌ను 2026 సంవత్సరానికి జోన్ ఛైర్మెన్‌గా నియమిస్తూ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్‌లు యాదా నాగేశ్వర రావు,నూలి వెంకట రమణ మూర్తి గవర్నర్ ప్రసాద్, 2026 గవర్నర్ కేదారిశెట్టి రవికుమార్ జిల్లాలోని అన్ని క్లబ్‌ల సభ్యులు పాల్గొన్నారు.

# అంకిత భావానికి నిదర్శనం

### కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా పాలూరి



**నరసాపురం,మేజర్న్యూస్:** పార్టీ పట్ల విధేయత, అంకితభావం ఉన్నవారికి అధిష్టానం ఏదో ఒక రోజు గుర్తింపునిస్తుంది. ఈ కోవలోకి చెందిన వ్యక్తి పాలూరి బాబ్జి. పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు. ఎన్నో ఏళ్లుగా పార్టీలో కష్టపడి పనిచేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు.పట్టణంలో 31వార్డులు ఉండగా,గడచిన మున్సిపల్ ఎన్నికల్లో 31 వ వార్డు నుండి కౌన్సిలర్ గా పోటీ చేసి ఘన విజయం సాధించారు.

వైసీపీ హవా కొనసాగుతూ 24 మంది కౌన్సిలర్లుగా వైసీపీ నుండి ఎన్నికయ్యారు. తెలుగుదేశం పార్టీ నుండి అనేక వార్డులలో పోటీ చేసినప్పటికీ పాలూరి బాబ్జి ఒక్కరే విజయం సాధించారు. అధికార వైసీపీ పార్టీ ఆ పార్టీలోకి ఆహ్వానించినప్పటికీ తెలుగుదేశం పార్టీపై ఉన్న మక్కువ, అంకితభావం, క్రమశిక్షణతో పార్టీని విడిచి వెళ్లలేదు. ప్రలోభాలకు గురి చేసినప్పటికీ చివరి శ్వాస వరకు తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతానని కరాకండిగా చెప్పారు. మున్సిపల్ సమావేశాల్లో ఆ పార్టీ నుండి ఒక్కరే ఉన్నప్పటికీ అధికార వైసీపీ విధానాలను తూర్పారబట్టేవారు. అటువంటి బాబ్జిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకత్వం గుర్తించింది. నిబద్ధతకు గుర్తింపుగా కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ఇచ్చింది.

సోమవారం ఈ విషయాన్ని పార్టీ అధిష్టానం బాబ్జికి తెలిపింది. ఈ సందర్భంగా ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ అంకితభావంతో పనిచేసే వారికి ఏదో ఒక రోజు గుర్తింపు వస్తుందని, పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టి కాపుల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. తనకు ఈ పదవి లభించేందుకు సహకార అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు,ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పొత్తూరి రామరాజు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# 'కోరాడ'కు ఘన సత్కారం



**పోడూరు,మేజర్న్యూస్** : పవిత్ర కార్తీక మాసంలో పోడూరు గ్రామంలో మురుడేశ్వర స్వామి దేవస్థానంలో పాలకొల్లు క్షీరరామలింగేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు ను సత్కరించారు, కోరాడ శ్రీనివాస్ మాట్లాడుతూ పవిత్రమైన దేవాలయంలో సత్కారం జరగడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తానని అన్నారు, అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా వడ్డించారు , ఈ కార్యక్రమంలో బాబా గిరాల చంటిరాల గాంధీ బొరవత్ నాగేశ్వరరావు, వీర మల్లికార్జున రావు , ఉండ్రాజవరపు రవి , గేదెల నరసింహారావు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చింతలపూడి ఏఎంసీలో జంగారెడ్డిగూడెం మండలానికి అధిక ప్రాధాన్యత



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** చింతలపూడి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏఎంసీ ప్రమాణ స్వీకారం మహోత్సవం మంగళవారం ఉదయం 10 గంటలకు చింతలపూడి మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ఘనంగా జరగనుంది. ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ గౌరవ్యక్షులుగా ఏ ఎంసి చైర్ పర్సన్ చీదరాల దుర్గా పార్వతి మధుబాబు, వైస్ చైర్మన్ గా మారిశెట్టి వీర వెంకట సత్యనారాయణ తో పాటు మరో 15 మంది డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రప్రథమంగా మహిళ చైర్ పర్సన్ దుర్గా పార్వతి మధుబాబు, వైస్ చైర్మన్ గా జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన మారిశెట్టి వీర వెంకట సత్యనారాయణ ఈ పదవులు దక్కటం కూటమి శ్రేణులు ఆనందోత్సవాల్లో ఉన్నారు. నూతన కమిటీని 17 మందిలో ఏడుగురు జంగారెడ్డిగూడెం పట్టణం మండలానికి చెందిన వారే కావడం విశేషం. వైస్ చైర్మన్ మారిశెట్టి వీర వెంకట సత్యనారాయణ,డైరెక్టర్ లు సత్యవరపు వెంకటేశ్వరరావు (బుజ్జి),పోకనాటి అంజిబాబు జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన వారైతే,డైరెక్టర్లైన వల్లభనేని అనసూయ, చీలవరపు ఇంద్రాణి, దండే పద్మ , పోకల శ్రీ జయ భాగ్యలక్ష్మి మండలంలోని గ్రామాలకు చెందిన వారై ఉన్నారు. వీరిలో ఆరుగురు టిడిపి శ్రేణులు, కాగా శ్రీ జయ భాగ్యలక్ష్మి జనసేన పార్టీ నాయకురాలుగా ఉన్నారు. చింతలపూడి ఏఎంసి చరిత్రలో గత 50 సంవత్సరాల్లో ప్రథమంగా జంగారెడ్డిగూడెంనకు వైస్ చైర్మన్ పదవి, మండలంలోని ఆరుగురికి డైరెక్టర్ల పదవులు రావడంతో సిఎం, డిప్యూటీ సీఎం,ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## సిఎస్‌టిఎస్ కళాశాలలో మాక్ పార్లమెంట్




**జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్:** స్థానిక సి.ఎస్.టి.ఎస్ ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ ప్రసాద్ బాబు అధ్యక్షతన చరిత్ర విభాగం ఆధ్వర్యంలో సోమవారం మాక్ పార్లమెంట్ ను నిర్వహించారు. ప్రసాద్ బాబు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు అలవడతాయన్నారు.వైస్ ప్రిన్సిపల్ బి.శ్రీనివాసరావు,ఐక్యూ ఏసీ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం.మధు, ఉపన్యాసకులు ఎం.శ్రీనివాసరావు, డాక్టర్ సన్యాసిరావు,తదితరులు ప్రసంగించారు.

## పెనుగొండ సుబ్బారాయుడు గుడిలో ఘనంగా శివ ఏకాహం.



**పెనుగొండ,మేజర్‌న్యూస్ :**పెనుగొండ కెనాల్ రోడ్డులో గల ప్రసిద్ధ శ్రీ వల్లీ దేవసేన సహిత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో సోమవారం ఉదయం శివ ఏకాహ 49 వ వార్షికోత్సవ మహోత్సవం ఘనంగా ప్రారంభం అయ్యింది.ఈ భక్తి సంకీర్తనల కార్యక్రమం మంగళవారం ఉదయం (24 గంటలు) వరకు కొనసాగుతుందని ఏకాహ నిర్వహణ కమిటీ ప్రతినిధులు యన్.కే.నాగేశ్వరరావు,వానపల్లి వీరాంజనేయులు, తమ్మా శంకరం అన్నారు.ఈ భజన సంకీర్తనల కార్యక్రమంలో ఉభయ గోదావరి, ఉభయ తూర్పు గోదావరి జిల్లాలకు చెందిన పలు భక్తి భజన సంఘాలు పాల్గొన్నాయి.డోలు వాయిద్యం కట్టుంగ నాగేశ్వరరావు, శ్రీను, హార్మోనియం ఎస్. సూర్యనారాయణ, అబ్బులు, మృదంగం చైతన్య కృష్ణ తదితరులు అందించారు.పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

## చిరుద్యోగుని ఆదుకునేందుకు ఉపాధ్యాయులు సహకరించడం అభినందనీయం



**భీమడోలు, నవంబర్ '10:** తమ శాఖలో చేస్తున్న చిరు ఉద్యోగి ఒకరు రోడ్డు ప్రమాదంలో చనిపోయిన సందర్భంగా, ఆయన కుటుంబాన్ని ఆదుకునేందుకు భీమడోలు మండలాని కి చెందిన ఉపాధ్యాయుల ముందుకు రావడం అభినందనీయమని విద్యాధికారులు శ్రీనివాసరావు ,భాస్కర్ కుమార్ అన్నారు. మండల వనరుల కేంద్రంలో విద్యాశాఖ మెసేంజర్ గా పనిచేస్తున్న బాలిన రామకృష్ణ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై, చికిత్స పొందుతూ మృతి చెందారు. దీనిని గమనించిన మండల విద్యాధికారుల విజ్ఞప్తి మేరకు ఉపాధ్యాయులు స్పందించారు.రూ. 85వేల 500 నగదు విరాళాలుగా సేకరించారు. భీమడోలు హైస్కూల్లో సోమవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సదరు మొత్తాన్ని మృతుడు బాలిన రామకృష్ణ కుటుంబానికి విద్యాధికారుల ద్వారా ఉపాధ్యాయులు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ మృతుని కుటుంబానికి ప్రభుత్వపరంగా రావాల్సిన మొత్తాలు త్వరితగచ్చిన వచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ రేపు బైక్ ర్యాలీ

– రావులపాలెం పార్టీ ఆఫీస్ నుండి కొత్తపేట ఆర్డిఒ ఆఫీస్ వరకు

– భారీ ఎత్తున పాల్గొనాలని పార్టీ శ్రేణులకు ప్రజలకు విజ్ఞప్తి మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, మాజీ శాసన సభ్యులు, డాక్టర్ బి.ఆర్.అం బేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీ కరణను నిరసిస్తూ... నవంబర్ 12 బుధవారం ఉదయం 9 గంటలకు రావులపాలెం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం నుండి కొత్తపేట ఆర్డిఓ ఆఫీస్ వరకు బైక్ ర్యాలీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జగ్గిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ బైక్ ర్యాలీలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలందరూ పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

# శ్రీ నూకాలమ్మ దేవస్థానంలో పంచామృత అభిషేకాలు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెంలోని శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో కార్తీక సోమవారం సందర్భంగా పంచామృత అభిషేకాలు జరిగాయి. విశేష అలంకరణతో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు.నిత్య పూజ కైంకర్యాలు ప్రధానార్చకులు కాళ్ళకూరి శంకర మహేష్ శర్మ నిర్వహించారు. ఆలయ శాశ్వత చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ,ఆలయ కమిటీ చైర్మన్ రొంగల నాగేశ్వర రావు,కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు శర వేగంగా జరుగుతున్నాయి.ఆలయ కళ్యాణ కళావేదిక వద్ద నర్మద అమృత లింగేశ్వర స్వామి వారి పంచలోహా ఉత్సవ లింగానికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారి వెండి చీర తయారీకి భక్తులు వెండి,ధన రూపాల్లో,పాత వెండి వస్తువులను సమర్పించి అమ్మవారి వెండి చీర తయారీలో భాగస్వాములు కావాలని డాక్టర్ రాజాన పండు,రొంగల నాగేశ్వర రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు చిటికెన రాంబాబు, పోలుపర్తి రాజు,గాలి నూకరాజు, చొప్పర్ల లక్ష్మీనారాయణ,పెన్మెత్స రాజం రాజు,కుటుంబ సభ్యులు పట్టణ, ప్రముఖులు, మహిళా కమిటీ, సేవా బృందం సభ్యులు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## ఏఎస్‌పీ సుస్మితకు శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ నేత 'రాయంకుల'



**కామవరపుకోట ,మేజర్‌న్యూస్:** ఇటీవల జంగారెడ్డి గూడెం అసిస్టెంట్ సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ గా బాధ్యతలు స్వీకరించిన సుస్మిత రామనాథన్‌ను సోమవారం మండల వైసీపీ అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ మర్యాద పూర్వకంగా కలిశారు. జంగారెడ్డిగూడెంలోని ఏఎస్పీ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్చం ఇచ్చి రాయంకుల శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కామవరపుకోట మండలంలో శాంతిభద్రతల గురించి చర్చించారు. ఏఎస్పీని కలిసిన వారిలో జిల్లా వైసీపీ సెక్రటరీ ముప్పిడి శ్రీను, జిల్లా యస్సి ఎస్టీ విజిలెన్స్ కమిటీ మాజీ సభ్యులు గుర్రాల రవి కుమార్, కామవరపుకోట మాజీ టౌన్ ప్రెసిడెంట్ నానాది సాగర్, చలమాల రాజేష్ కుమార్ ,ఇళ్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రతి పౌరుడు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి




**జంగారెడ్డి గూడెం ,మేజర్‌న్యూస్:** ప్రతి పౌరుడు చట్టాలపై, ప్రభుత్వం నుంచి పొందే పథకాలపై అవగాహన కలిగి ఉండాలని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్ )సి హెచ్ కిషోర్ కుమార్ అన్నారు. జాతీయ న్యాయ సేవ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం స్థానిక కోర్ట్ ప్రాంగణంలో న్యాయవాదులు,పోలీస్ సిబ్బందితో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు మండల న్యాయ సేవాధికార సంస చైర్మన్ కిషోర్ కుమార్ అధ్యక్షతన వహించారు.ఈయన మాట్లాడుతూ న్యాయవాదులు,ప్రజలకు చట్టాలపై అవగాహన కలిగి ఉండే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.డిసెంబర్ 13వ తేదీ జరిగే జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యే విధంగా చూడాలన్నారు. కక్షి దారులకు అవగాహన కల్పించాలని న్యాయవాదులకు పోలీస్ సిబ్బందిని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి. ఎస్. ఆర్ మూర్తి, పలువురు న్యాయవాదులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


## గోకుల తిరుమల పారిజాత గిరిలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు





**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** కార్తీక మాసం సందర్భంగా స్థానిక గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో కార్తీక సోమవారం సందర్భంగా ఉదయం 10 గంటలకు సామూహిక రామ సత్యనారాయణ స్వామి వారి పూజలు ఘనంగా జరిగాయి. ఈరోజు జరిగిన ఈ వ్రతంలో సుమారు 150 మంది దంపతులు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు నల్లూరి రవికుమారాచార్యులు,ఋషికేశ్ ఆచార్యులు, కుమారాచార్యులు, రాఘవాచార్యులు జరిపించారు. పూజా కార్యక్రమ ఏర్పాట్లను ఆలయ కార్య నిర్వహణ అధికారి కలగర శ్రీనివాస్ పర్యవేక్షించారు. ఉభయదాతలుగా ఏలూరు కి చెందిన ముప్పన శ్రీనివాసు,శాంతి కుమారి దంపతులు వ్యవహరించి అన్న ప్రసాద వితరణ,పూజా ద్రవ్యాలు సమకూర్చారు. వీరిని ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పారిజాత గిరి నూతన ధర్మకర్తల మండలి చైర్మన్ అల్లూరి రామకృష్ణ,కన్నా కృష్ణ, అన్నప్రగడ వీర రాఘవులు, మద్ది ప్రసాద్,ప్రసన్న పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు అబ్బిన దత్తాత్రేయ,ఇళ్ల రామ్మోహనరావు,దండు ధనరాజు, తదితరులు పాల్గొన్నారని ఈవో కలగర శ్రీనివాస్ తెలిపారు.

# కేంద్రమంత్రి వర్మ తండ్రి సూర్యనారాయణ రాజుకు పలువురు ప్రముఖుల నివాళులు







**భీమవరం,మేజర్‌న్యూస్ :** కేంద్రఉక్కుభారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ తండ్రిసంవత్సరికం కార్యక్రమాన్ని సోమవారం భీమవరంలోని డాక్టర్ కెఎస్ రాజు ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు. సంవత్సరికం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తోపాటు పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, శ్రీనివాస్ వర్మ కుటుంబసభ్యులు పాల్గొని స్వర్గీయ భూపతి రాజు సూర్యనారాయణ రాజు చిత్రపటానికి పుష్పాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ, భీమవరం ఎమ్మెల్యే, రాష్ట్ర పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, టిడిపి జిల్లా అధ్యక్షులు, ఏపిఐఐసి చైర్మన్ మంతెన రామరాజు, ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల బాబ్జీ, రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక సంస్థ చైర్‌పర్సన్ పీతల సుజాత, డీసీఎంఎస్ చైర్మన్‌గా చాగంటి మురళీకృష్ణ, బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి, మాజీ ఎమ్మెల్సీ చైతన్య రాజు, మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు, ఉండి జనసేన ఇన్చార్జ్ జుత్తుగ నాగరాజు, నరసాపురం ఆర్డీవో దాసి రాజు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీ ప్రసన్న, రాష్ట్ర కార్యదర్శి భోగిరెడ్డి ఆదిలక్ష్మి, ఆక్వా ఎక్స్పోర్టర్ ఇర్రి%శీ%కి సూర్యారావు, ఏఎంసి మాజీ చైర్మన్ ఇందుకూరి రామలింగరాజు, విష్ణు విద్యా సంస్థల జిఎం ప్రసాదరాజు, బిజెపి నాయకులు అల్లూరి సాయి దుర్గరాజు, పేరిచర్ల సుభాష్, కంతేటి వెంకట్రాజు, చెరుకువాడ రంగసాయి, ఏఎంసి వైస్ చైర్మన్ బండి రమేష్, పెద్ద సంఖ్యలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు, ప్రముఖుల తోపాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

**మంత్రి నారా లోకేష్‌కు వినతి - శాసనసభ్యులు చిర్రి బాలరాజు**



**జీలుగుమిల్లి, మేజర్‌న్యూస్:**పోలవరం నియోజకవర్గంలోని పాఠశాల భవనాలు నిర్మాణం, డిగ్రీ కాలేజ్, ఫైర్ స్టేషన్, కమర్షియల్ కాంప్లెక్స్‌కు నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరించాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు మంత్రి నారా లోకేష్‌ను కోరారు. విద్యశాఖ మంత్రి నారా లోకేష్‌ని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సోమవారం మంగళగిరి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో పునర్నిర్మాణం జరగని పాఠశాలల భవనాలను పునరుద్ధరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కొయ్యలగూడెం మండల కేంద్రంలో డిగ్రీ కాలేజ్, ఫైర్ స్టేషన్, వ్యాపార సముదాయ (కామర్స్ కాంప్లెక్స్) నిర్మాణానికి సహకరించాలంటూ వినతిపత్రం సమర్పించారు. వినతి పత్రాన్ని పరిశీలించిన మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు. వీరితోపాటు కొయ్యలగూడెం కూటమి నాయకులు దుగ్గిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం



**ఎమ్మెల్యే ధర్మరాజు, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు శ్రీకారం**

**భీమడోలు, మేజర్‌న్యూస్ :** ఉంగుటూరు నియోజకవర్గం పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు సోమవారం పని ప్రారంభించాయి. తొలి కేంద్రంగా గుర్తింపు పొందిన గుండుగొలను రైతు సేవా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని శాసనసభ్యులు పి.ధర్మరాజుతో పాటు, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు ధాన్యం తేమ కొలిచే యంత్రం పనితీరును పరిశీలించారు. తేమ శాతాన్ని గుర్తించే విధానాన్ని భీమడోలు వ్యవసాయ అధికారి ఉషారాణి తెలియజేశారు. అనంతరం వారు రైతులతో మమేకమయ్యారు వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఆ తరువాత నియోజకవర్గం నుంచి మిల్లులకు తరలించే రవాణా వ్యవస్థను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు ధాన్యం తరలించే విషయమై ఇబ్బందులు ఏర్పడితే తన దృష్టికి తేవాలని తన దృష్టికి తేవాలని కోరారు . శాసనసభ్యులు ధర్మరాజు మాట్లాడుతూ, రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్న హామీ ఇచ్చారు. దీనికోసం అవసరమైన ఏర్పాట్లు గురించి తెలియజేశారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకుంటే రైతులను ఆదుకునేందుకు టార్పాలిన్ల ను రైతు సేవా కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచామన్నారు. రైతుల అవసరాల మేరకు నాణ్యమైన గోనె సంచులు సిద్ధం చేశామన్నారు. కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వం పెండింగ్లో ఉంచిన ధాన్యం కొనుగోలు మొత్తాలను అందజేసిందన్నారు.వచ్చే వ్యవసాయ సీజన్ కు అవసరమైన నాణ్యమైన విత్తనాలను సిద్ధం చేయాలని వ్యవసాయ అధికారులు ఆదేశించారు. ఎం టి యు 126 వరి రకం కొనుగోలులో కొన్ని ఇబ్బందులు ఏర్పడుతున్న దృష్ట్యా వ్యవసాయ అధికారులు ప్రత్యాన్నాయలు సిద్ధం చేయాలని కోరారు. వ్యవసాయ శాఖ భీమడోలు సహాయ సంచాలకులు రాజకుమారి మాట్లాడుతూ, మండలంలో సాగు జరిగిన 12,943 ఎకరాల నుంచి 72,241 టన్నుల ధాన్యం ఉత్పత్తి జరుగుతుందని అంచనాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో గుండుగొలను సొసైటీ అధ్యక్షులు సిరి బత్తిన కొండబాబు, భీమడోలు తహసిల్దార్ రమాదేవి పాల్గొన్నారు.

## అధ్వానంగా పోడూరు - మార్టేరు రహదారి

**ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు**



**పోడూరు ,మేజర్ న్యూస్:** పోడూరు నుండి జగన్నాధపురం, మార్టేరు వెళ్లే రహదారి అద్వానంగా ఉంది, నడవాలంటేనే నరక యాతనకు గురవుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వాలు మారినా రోడ్లు అభివృద్ధి కి నోసుకోలేదని ప్రజలు మండిపడ్డారు.పోడూరు గ్రామం నుండి జగన్నాధపురం,మార్టేరు వెళ్లే రోడ్డును అభివృద్ధి సర్పంచ్ గతంలో కొంత మేర మెటల్ to చదును చేశారు. కానీ ప్రభుత్వం ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు రోడ్డు గుంతలుతో అద్వానం గా మారింది. పోడూరు మండలంలోని మండల కార్యాలయం నాకు వెళ్లే అతి దగ్గర గా ఉండే ఈరహదారి అద్వానంగా మారటం to వాహనదారులు, బాటచారులు నడవాలంటేనే నరక యాతన పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. ఏది ఏమైనప్పటికి అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్డునిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## జనసేన బలోపేతానికి కృషి చేయాలి

**-ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ**





**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ బలోపేతానికి నాయకులు , కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పిలుపునిచ్చారు. మండలంలోని గురజ గ్రామంలో జనసేన పార్టీ కార్యాలయాన్ని జయమంగళ వెంకటరమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని ఎగరవేశారు. పార్టీ అభివృద్ధికి అందరిని సంఘటితంగా ఏకం చేయాలన్నారు. పార్టీ విధి విధానాలు ప్రజల్లోకి తీసుకు వెళ్ళవలసిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వీరంకి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు వర్రే హనుమాన్ ప్రసాద్ , ప్రధాన కార్యదర్శి భూపాల నాని , సంయుక్త కార్యదర్శిలు ఎ ఎన్ బాబు, మోటేపల్లి హనుమాన్ ప్రసాద్ , పోకల దేవేంద్ర గోపాలకృష్ణ , వీరిశెట్టి కొండ , శీలం కిరణ్ కుమార్ , శీలం నాగమణి , జనసైనికులు , వీర మహిళలు పాల్గొన్నారు.

## నేడే ఆగిరిపల్లిలో మెగా జాబ్ మేళా-రాష్ట్ర సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారథి



**ఆగిరపల్లి,మేజర్‌న్యూస్ :**నేడు (ఈనెల 11 వతేదీ) అగిరిపల్లి లో మెగా జాబ్ మేళా నిర్వహించి 1135కి పైగా నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థ సారథి చెప్పారు. ఆగిరిపల్లి లోని జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో ఈనెల 11వ తేదీ మంగళవారం ఉదయం 9 నుండి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా 1135 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకుగాను 17 కంపెనీలకు సంబందించిన ప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఎస్.సి.సి నుండి ఇంటర్, ఐ. టి. ఐ., డిగ్రీ, బి. ఫార్మసీ, బి.టెక్, తదితర కోర్స్ లు పూర్తిచేసినవారు ఈ జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగ అవకాశం పొందవచ్చున్నారు. జాబ్ మేళాకు హాజరు అయ్యే అభ్యర్థులు తమ బయోడేటా మరియు సర్టిఫికెట్స్ జిరాక్స్‌తో హాజరు కావాలన్నారు. ఇతర వివరాలకు 8374039719, 9491694228 ను (9988853335 టోల్ ఫ్రీ) నెంబర్లను సంప్రదించవచ్చని, నిరుద్యోగ యువత ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పార్థసారథి విజ్ఞప్తి చేశారు.